రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిలిం పోటీలకు ఆహ్వానం



2లో

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త




ఐదేళ్ల చిన్నారికి గుండెపోటు!

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 17-10-2024 | సంపుటి : 15 | సంచిక : 108 | పేజీలు : 12 | వెల : 5/-

# అప్పులేరెడ్డి!

- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్
- షాకింగ్ విషయాలు వెల్లగక్కిన మాజీ మంత్రి
- అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్ అంటూ కామెంట్స్
- 80 వేల కోట్లు బడా కాంట్రాక్టర్లకే ధారాదత్తమా?



నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో గత ప్రభుత్వాలు తెచ్చిన అప్పులను తీర్చటంతో పాటు ఇచ్చిన హామీల అమలుకు ఈ ప్రభుత్వాలు భారీగా అప్పులు చేస్తున్న సంగతి తెలిసిందే! ఇది రాజకీయంగా అధికార విపక్షాల మధ్య పెద్ద రగడకు దారితీయటంతో పాటు సామాన్యుల్లో సైతం డిబేట్ కొనసాగుతోంది.

హైదరాబాదులో హైడ్రా కూల్చివేతల పై ఘాటుగా స్పందిస్తున్న మంత్రి కేటీఆర్ తాజాగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 10 నెలలు పూర్తయిన వేళ అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్ అంటూ ట్విట్టర్ వేదికగా కీలక కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కుర్చీ ఎక్కిన రోజు నుంచి

మిగతా 2వ పేజీలో...





# ఐదుగురూ!

- మంత్రి వర్గంలో ఐదు బెర్తులు!
- ఒకరికి ఉద్వాసన పలికే ఛాన్స్
- రేవంత్ ఢిల్లీ టూర్‌లో నిర్ణయాలు
- సురేఖపై హైకమాండ్ సీరియస్
- మంత్రివర్గంలో ఛాన్స్ దక్కేదెవరికి?
- సామాజిక సమీకరణాలు పరిగణన



(నీలగిరివార్త - తెలంగాణ బ్యూరో చీఫ్) తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం అవుతోంది. కాంగ్రెస్ హైకమాండ్ ఈ మేరకు సీఎం రేవంత్ కు అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో ఖాళీల భర్తీతో పాటు గా ఒక మంత్రికి ఉద్వాసన. శాఖల మార్పు ఖాయమని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరయ్యేందుకు ఢిల్లీ వెళ్తున్న రేవంత్ తుది జాబితా పైన చర్చించనున్నారు. అదే విధంగా నామినేటెడ్ పదవుల భర్తీ పైన ఈ పర్యటనలో ఫైనల్ నిర్ణయం జరిగే అవకాశం ఉంది.

**మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్ రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. గురువారం జరగనున్న సీడబ్ల్యూసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరు కానున్నారు. ఆ తరువాత పార్టీ అధినాయకత్వంతో సమావేశం అవుతారు. ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణ పైన తుది చర్చలు జరగనున్నట్లు సమాచారం. ఈ నెలాఖరులోకా మంత్రివర్గ విస్తరణ పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే హైకమాండ్ కు నివేదిక ఇచ్చారు. దీంతో, దీపావళికి ముందే మంత్రివర్గ విస్తరణ ఖాయమని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

**సురేఖ తొలగింపు ఖాయం**

రేవంత్ మంత్రివర్గంలో ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఒకర్ని తొలగించటం ఖాయమని తెలుస్తోంది. మంత్రి సురేఖ వ్యవహార శైలి పైన పార్టీ నాయకత్వం ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. నాగార్జున కుటుంబం పైన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మంత్రిగా ఉంటూ సొంత పార్టీ నేతల తో వైరం పోలీసు స్టేషన్ కు వెళ్లటం

మిగతా 2వ పేజీలో...

# పల్లె పండగలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



బుట్టాయిగూడెం మండలంలో 4 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో ఒకేసారి రికార్డు స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

2లో



2లో

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకే!

- ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా పథకాలు
- ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం
- జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

# కబ్జాల్లో 'ప్రకాశం'



- నీటిపారుదల శాఖలో లస్కర్లు ఏరి?
- మితిమీరుతున్న రియల్ వ్యాపారుల ఆగడాలు
- కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు
- వాగులలో మట్టిపోసిన అక్రమార్కులు
- యర్రగొండపాలెం రాళ్ల వాగు మధ్యలో గోడ!
- జిల్లా కేంద్రంలో యథేచ్ఛగా ఆక్రమణలు

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త : రైతులకు సాగునీరు అందించే ప్రధానమైన ప్రాజెక్టుల కాలువల పర్యవేక్షణకు గతంలో ఇరిగేషన్ శాఖలో కిందిస్థాయిలో లస్కర్లు (మ్యాన్ మజ్దూర్)ఉండేవా రు.క్షేత్రస్థాయిలో కాలువల పై వీరి పర్యవేక్షణే కీలకంగా ఉండేది.ప్రాజెక్టులు నిండినా..నిం డకపోయినా..సాగునీరు విడుదల అయినా..కాకపోయినా ఈ లస్కర్లు కాలువలపైనే విధులు నిర్వహించేవారు.కాలువల పూర్తి బాధ్యత లస్కర్లపైనే ఉండేది.ఇరిగేషన్ శాఖలో లస్కర్ల పాత్ర కీలకంగా ఉండేది.అన్ని ప్రాజెక్టుల పరిధిలో కాలువల పర్యవేక్షణకు లస్కర్ల నియామకాలు ఎప్పటికప్పుడు కొనసాగేవి.ప్రస్తుత అధికార ప్రభుత్వం లస్కర్ల నియమకాలు చేపట్టక పోగా కొన్ని ప్రాంతాలలో లస్కర్లే ఖద్దరు చుక్కలు తొడిగి ఉద్యోగ బాధ్యతలు కూడా మరిచి పూర్తిస్థాయిలో రాజకీయాలు చేసుకుంటూ నెలవారి జీతాలను

మిగతా 2వ పేజీలో...



# ఐఏఎస్‌లు.. ఎందుకీ దోబూచులాట!

- తెలంగాణా వదిలి ఏపీకి వెళ్లడం ఇష్టం లేదా?
- ఎక్కడైనా ఉద్యోగమే! అదే వేతనంఅదే డీఏ, అలవెన్సులు
- ఉన్న చోటునుండి కదలమనడమే ప్రశ్నార్థకం?
- హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు దక్కని ఊరట!

నీలగిరివార్త - తెలంగాణ బ్యూరోచీఫ్ : ఐఏఎస్‌లు అంటే ప్రజా సేవ చేయడానికి నియమితులయిన వారు. వారికి ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడ పనిచేయాల్సి ఉంటుంది. సివిల్స్ చదవి ఐఏఎస్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని వచ్చిన వారందరికీ వారికి రాష్ట్రాలకు కేటాయిస్తుంది. వారు ఏ పోస్టింగ్ ఇచ్చినా చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రజలకు సేవను మరింతగా చేయడానికి వారు కృషి చేయాల్సి ఉంటుంది. అలాగే ఐపీఎస్ లు కూడా శాంతి భద్రతల పరిరక్షణకు నియమితులవుతారు. నిష్పక్షపాతంగా జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాల్సి ఉంటుంది. శిక్షణలోనూ అదే చెబుతారు. కానీ మన ఐఏఎస్‌లు

మిగతా 2వ పేజీలో...

## జర సూడుండ్రి..





# ఐదేళ్ల చిన్నారికి గుండెపోటు!

- ఆస్పత్రిలో పరీక్షిస్తుండగానే మృతి
- కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో విషాదం

**కరీంనగర్, నీలగిరివార్త :**
ఐదేళ్ల చిన్నారి ఆయుష్షును గుండెపోటు మింగేసింది. ఆ కుటుంబంలో విషాదం నింపింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన రాజు, జమున దంపతులకు ఉక్కులు(5) అనే కుమార్తె ఉంది. ఏకైక సంతానం కావడంతో బాలికను అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. అయితే ఎప్పటిలాగానే మంగళవారం ఉదయం నిద్రలేచిన బాలిక కాసేపు ఆడుకుంది. కాసేపటి తర్వాత తనకు కళ్లు తిరుతున్నాయంటూ తల్లికి చెప్పింది. స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లగా వెంటనే హన్మకొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో బాలికను తీసుకుని హన్మకొండ ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే వైద్యులు పరీక్షిస్తుండగానే ఉక్కులు మృతిచెందింది. బాలిక గుండెపోటుతో మృతిచెంది నట్లు వైద్యులు నిర్ధారించారు. ఉక్కులుకు పుట్టినప్పటి నుంచే గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని, ఆ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించలేకపోయాని డాక్టర్లు తెలిపారు. ఆ సమస్యల వల్ల చిన్నారికి గుండెపోటు వచ్చి ఉంటుందని వెల్లడించారు. బాలిక మృతితో కుటుంబంలోనూ, గ్రామంలోనూ విషాదం అలుముకుంది.



# పల్లె పండగలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**ఏలూరు, నీలగిరివార్త ప్రతినిధి :**
బుట్టాయిగూడెం మండలంలో 4 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ రాష్ట్రవ్యాప్తంగా పల్లెపండుగ పేరుతో ఒకేసారి రికార్డు స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొ న్నారు. రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో వీటిని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ పల్లెపండుగలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్లతో 30,000 పనులను చేపట్టనుందన్నారు. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకేసారి నిర్వహించనున్నారు, ఇది గ్రామీణ అభివృద్ధికి పెద్ద దోహదం చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు ,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగ కృష్ణ , జిల్లా కార్యదర్శి గడ్డమును రవికుమార్,మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, ఎంపీడీఓ,ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకే!

- ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా పథకాల అమలు
- ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం
- జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం
- అధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి పొంగులేటి



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :**
ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని, ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మా ణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ, సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని, మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు, సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పూర్తయిందని, నాలుగు, ఐదురోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13 వేల కోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2 లక్షలపైగా రుణాలు ఉన్న వారు పై నున్న రుణాలు చెల్లిస్తే 2 లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్న వడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలనిమంత్రి సూచించారు. ప్రతి వారం మండలం లోని గ్రామాలను ఎంపిడిఓ, తహసిల్దార్ లు తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజలకు అవసరాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని, లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి. బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎం.వి. పాలెం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పడిపోయిన విద్యుత్ పోల్ లను వెంటనే తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిలిం పోటీలకు ఆహ్వానం

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**నీలగిరివార్త- మెదక్ జిల్లా ప్రతినిధి:**
మెదక్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానించ నుందని మెదక్ జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని మెదక్ జిల్లా పరిధిలో కల ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించ బడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సాహంగ పాల్గొనాలన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి 3 నిమిషాలు గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20 వ తేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10/8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలనుసైబర్ నేరాలు ఈవ్టీజింగ్, ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్దాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20 వ తారీఖు లోపు మెదక్ జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం లోని పి ఆర్ ఓ.సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 8712529559, 9640474336 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించారు. సమాజంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కబ్జాల్లో 'ప్రకాశం'

**మొదటిపేజీ తరువాయి..**
పొందుతున్నారు.ఇంతటితో ఆగకుండా ఏకంగా బహిర్గతంగానే ఫ్లెక్సీ లలో కూడా లక్కర్ల ఫోటోలు వేసుకునే స్థాయికి దిగజారుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం నిద్రవస్థలో ఉందని చెప్పడానికి ఇటువంటి సంఘటనలే నిదర్శనం..జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూమి ఉందంటే చాలు కబ్జాదారుల కన్ను పడినట్లే..అడిగేవారే లేరన్నట్లుగా అక్రమణలకుపాల్పడుతున్నారు. చెరువులు.. నీటికుంటలు అనే తేడా లేకుండా ఖాళీ స్థలం కనిపిస్తే చాలు ఆన్యాక్రాంతానికి గురవుతున్నాయి.ప్రకాశంజిల్లా వ్యాప్తంగా సుమారుగా 170 పెద్ద చెరువులు,కుంటలకుగాను వీటిలో 11 పెద్ద చెరువులు,154 కుంటలు చెరువులు సుమారుగా లక్ష ఎకరాలు విస్తీర్ణంలో ఉండగా, 74000 ఎకరాల ఆయకట్టు ఉంది.రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువులు,కుంటలకు సంబంధించిన స్థలాలు చాలావరకు కబ్జాకు గురైనట్లు ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు.దీంతో చెరువు విస్తీర్ణం తగ్గి,నీరు అనుకున్న స్థాయిలో నీరు నిల్వ ఉండకపోవడంతో ఆయకట్టు ప్రాంతంలోని భూములకు నీరు సరిపోవడంలేదన్న ఆరోపణలున్నాయి. అంతేకాకుండా సమీపంలోని బోరు బావుల్లోనూ భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. చెరువులు, కుంటల స్థలాలు కబ్జాకు గురవుతున్న విషయం పై మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ,నామామాత్రపు పరిశీలనను చేపట్టి చర్యల్లేకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మార్కాపురం రెవిన్యూలో చెరువులు,వాగుల భూములు పెద్ద ఎత్తున కబ్జాకు గురవుతున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తేచాలు భూ బకాసురులు కబ్జాలకు పాల్పడుతున్నారు.తాజాగా మార్కాపురం పట్టణంలోని వాగును కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరబట్టారు.నడిబొడ్డున ఉన్న చెరువు భూములను కొందరు వ్యాపారులు కబ్జా చేశారు.జిల్లా కేంద్రంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతుండగా ఖాళీ స్థలం దొరకడం గగనంగా మారింది.దీంతో అక్రమార్కుల కళ్లు వాగులు,చెరువుల పై పడుతున్నాయి.కబ్జా చేసిన భూముల్లో రాత్రికి రాత్రే మట్టిపోసి చదును చేస్తూ నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి రాకపోవడం విచారకరం.ఇప్పటికే పట్టణంలో పలు ప్రభుత్వ భూములు,నాలాలు కబ్జాలకు గురికాగా,ప్రస్తుతం తేదేపా ఇంచార్జీ " గుడూరి ఎరిక్షణ్ బాబు "సెగ్మెంట్లో కూడా కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది.ఈ నేపథ్యంలో భాగంగానే యర్రగొండపాలెం రాళ్ళవాగును కూడా కొందరు గత అధికారపార్టీ వైసీపీ నేతలే అక్రమించుకోవడం గమనార్హం.

**సర్వేతోనే బయటపడనున్న కబ్జా బాగోతం**
చెరువులు, కుంటల స్థలాలు కబ్జాలకు గురికాకుండా ఉండేందుకు అధికారులు మరోసారి సర్వేను చేపడితేనే అరికట్టవచ్చునని ఆయా గ్రామాల రైతులు అంటున్నారు.ఆన్యాక్రాంతమైన చెరువులు,కుంటలను స్వాధీన పరుచుకునేందుకు అవకాశం ఉంటుంది.ఫిర్యాదు చేసినవే కాకుండా పూర్తి స్థాయిలో కబ్జా బాగోతం బయటపడే వీలుంటుంది. పలుమార్లు రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు వచ్చి ఆక్రమణకు గురవుతున్న చెరువుల విషయమై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. యర్రగొండపాలెం గ్రామానికి చెందిన రైతులు ఇటీవల చెరువు ఆక్రమణ పై అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి భావి తరాల భవిష్యత్తు కొరకై జిల్లాస్థాయిలో కబ్జాలకు గురైనటువంటి చెరువులు,వాగులు,నీటి కుంటల పై సమగ్ర విచారణ నిర్వహించలంటూ రైతు సంఘాలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు.


**చట్టపరంగా చర్యలు తీసుకుంటాం**



వాగులు,నాలాలు,చెరవుల స్థలాలను కబ్జా చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకు టాం. ఆయా స్థలాల్లో చేపట్టే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకూడదంటూ ఇప్పటికే జిల్లా అధికారులకు లేఖ ఆదేశాలు పంపమ న్నారు.సదరు స్థలాల్లో కట్టడాలకు అనుమ తిచ్చే ముందు తమకు తెలియపరుచాలని కోరాం.ఎట్టి పరిస్థితుల్లోకూడా వ్యవసాయ భూములు, చెరువు స్థలాలలో, వాగులలో భూముల్లో చేపట్టే నిర్మాణాలకు,వ్యవసాయ సాగులకు అనుమతులు ఉండవు.ఎవరైనా సదరు స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.

- తమీమ్ అన్సారియా, కలెక్టర్

# అప్పుల్‌రెడ్డి!



**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పుల విలువ రూ.80,500 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించారు. కేవలం 10 నెలల కాలంలో రికార్డు స్థాయిలో రేవంత్ సర్కార్ అప్పులు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలేదని, ఒకప్పుడు అప్పులు తప్పు అన్న వాళ్లు ప్రస్తుతం భారీగా రుణాలు తెస్తున్నారని, వాళ్లను ప్రస్తుతం దేనితో కొట్టాలంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ 10 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టును కట్టలేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ విమర్శించారు. అలాంటప్పుడు తెస్తున్న అప్పులు ఎటుపోతున్నాయని, ఈ 80 వేల కోట్ల ధనం ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టంటూ ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా? కమీషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అంటూ రేవంత్ సర్కార్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఒకప్పుడు అప్పు శుద్ధ తప్పని ప్రచారం చేసి ప్రస్తుతం అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడుతున్నారని ట్విట్టర్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆఎస్ హయాంలో తాము అప్పుగా తెచ్చిన సొమ్ముతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసాను మౌలిక సదుపాయాల పెంపుకు వినియోగించామని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలు దశాబ్దాలుగా పడుతున్న కష్టాలను రుణంతో తీర్చామని కానీ ప్రస్తుతం తెస్తున్న అప్పులు ఎటుపోతున్నాయో?అడ్రస్ తెలియటం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా చేయకుండా, అస్సలు కొత్త ప్రాజెక్టులు కట్టకుండా, నెలల పాటు వేతనాలు చెల్లించకుండా అప్పుగా తెస్తున్న డబ్బును ఎవరి జోబుల్లోకి మళ్లిస్తున్నారని అధికార ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంపద సృష్టి కాకుండా సొంత ఆస్తులను పెంచుకోవటానికి అప్పులు చేయటం క్షమించరాని నేరంగా కేటీఆర్ పేర్కొన్నారు. ఇది తెలంగాణ భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారతాయని అన్నారు.

# ఐదుగురూ!


**మొదటిపేజీ తరువాయి..**
సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఢిల్లీ దాకా వచ్చి ఫిర్యాదులు చేయటాన్ని పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. దీంతో సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించటంఖాయమనే అభిప్రాయం పార్టీ ముఖ్యుల్లో వినిపిస్తోంది. అదే సమయంలో కొత్తగా అయిదుగురికి మంత్రివర్గం లో అవకాశం దక్కటం ఖాయమైనట్లు సమాచారం.

**సామాజిక సమీకరణాల పరిగణన**
సామాజికసమీకరణాలను పరిగణన లోకి తీసుకొని అయిదుగురు ఎంపిక పైన రేవంత్ తో భేటీ సమయంలో నిర్ణయం జరగనుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సీనియర్ నాయకుడు ప్రేమ్ సాగర్ రావుతో పాటు, వివేక్, వినోద్ సోదరులు రేసులో ఉన్నారు. వీరిలో వివేక్ కు మంత్రి పదవి ఖాయమని చెబుతున్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం తాజాగా మంత్రి పదవి రేసులో ముందుకు వచ్చారు. రేవంత్ మంత్రివర్గంలో ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఒకర్ని తొలగించటం ఖాయమని తెలుస్తోంది. మంత్రి సురేఖ వ్యవహార శైలి పైన పార్టీ నాయకత్వం ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. నాగార్జున కుటుంబం పైన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు మంత్రిగా ఉంటూ సొంత పార్టీ నేతలతో వైరం. పోలీసు స్టేషన్ కు వెళ్లటం. సొంత పార్టీ ఎమ్మెల్యేలే ఢిల్లీ దాకా వచ్చి ఫిర్యాదులు చేయటాన్ని పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. దీంతో సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించటంఖాయమనే అభిప్రాయం పార్టీ ముఖ్యుల్లో వినిపిస్తోంది. అదే సమయంలో కొత్తగా అయిదుగురికి మంత్రివర్గం లో అవకాశం దక్కటం ఖాయమైనట్లు సమాచారం. ఆయన సోదరుడు మంత్రిగా ఉండటంతో రాజగోపాల్‌కు ఇప్పు డే ఛాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి. రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలో ఒకరికి మంత్రి పదవి ఖాయమని చెబుతున్నారు. ముదిరాజ్ వర్గానికి మంత్రివర్గంలో అవకాశం ఇస్తే మహబూబ్ నగర్ కు చెందిన శ్రీహరి పేరు రేసులో ఉంది. దీంతో, వారం రోజుల్లో తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఖాయమని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. దీంతో, ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఇప్పుడు రాజకీయ శ్రేణుల్లో ఆసక్తి కలిగిస్తోంది.

# ఐఏఎస్‌లు.. ఎందుకీ దోబూచులాట!

**మొదటిపేజీ తరువాయి..**
మాత్రం కొన్ని ప్రాంతాలకు అలవాటు పడిపోయి అక్కడి నుంచి కదలమని భీష్మించుకుని కూర్చుండటమే ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు దక్కని ఊరట!**
ఐఏఎస్ ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణిప్రసాద్, సృజన, శివశంకర్, హరికిరణ్ లు నిన్న క్యాట్ ను ఆశ్రయించారు. అయితే క్యాట్ లో నిన్న వాదనలు విని వీరిని వెంటనే ఎక్కడికి కేటాయించిన వారు అక్కడ రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అయితే ఈరోజు వారంతా తిరిగి హైకోర్టును ఆశ్రయించారు. మధ్యాహ్నం లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. కానీ హైకోర్టు మాత్రం నిర్ద్వంగా వారి పిటీషన్ ను కొట్టివేసింది. సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ట్రైబ్యునల్ లో వినిపించిన వాదనలే హైకోర్టులో వినిపించేందుకు ఐఏఎస్‌ల తరుపున న్యాయవాదులు వినిపించబోయినా హైకోర్టు వినిపించలేదు. ఈ సందర్భంగా హైకోర్టు కొంత కటువైన వ్యాఖ్యలు చేశారు.తమకు పదిహేను రోజులు సమయం ఇవ్వాలని, స్టే ఇవ్వాలని వారు కోరారు. కానీ హైకోర్టు మాత్రం స్టేలు ఇస్తూ పోతే ఈ అంశం ఎప్పటికీ తేలదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముందు కేటాయించిన




రాష్ట్రాల్లో చేరాలని తెలిపింది. బాధ్యతాయుతమైన వృత్తిలో ఉండి ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహార శైలి ఉండకూడదని కూడా అభిప్రాయపడింది. ఎవరు ఎక్కడ పనిచేయాలన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఎక్కడైనా ఉద్యోగమే. అదే వేతనం.అదే డీఏ, అలవెన్సులు ఇక వీరు ఎక్కడ పనిచేస్తే తప్పేముంది అన్నది కూడా సామాన్యుల నుంచి తెలంగాణా వదిలి ఏపీ కి వెళ్లడం ఇష్టం లేదా? తమకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోకుండా ఎందుకు కాలహరణం చేస్తున్నారన్న ప్రశ్న ఎదురవుతుంది.

**తెలంగాణా వదిలి వెళ్లడం ఇష్టం లేదా?**
హైకోర్టు తీర్పు వీరంతా ఇప్పుడు ఎవరి రాష్ట్రాల్లో వారు రిపోర్టు చేయాల్సిన పరిస్థితి ఈరోజే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీన రిపోర్టు చేయమంది. హైదరాబాద్ నుంచి ఏపీకి వెళ్లడం ఇష్టం లేక కొందరు ఇలా వ్యవహరిస్తున్నారన్న విమర్శలయితే ఉన్నాయి. అయితే ఏపీ కూడా ఒక రాష్ట్రమేకదా? అక్కడ ప్రజలకు సేవ చేయాల్సిన అవసరం లేదా? అన్నది కూడా ఐఏఎస్ లు ఆలోచన చేయడం లేదు. ఐఏఎస్, ఐపీఎస్ లకు ఇది కొత్తేమీ కాదు. గతంలో అయితే ఎక్కడ పోస్టింగ్ ఇచ్చినా వెళ్లేవారు. కానీ ఇప్పుడు మాత్రం తమకు అనువైన ప్రాంతంలోనే పనిచేయడానికి ఇష్టపడుతున్నారు. హైదరాబాద్ కల్చర్,వాతావరణానికి అలవాటు పడిపోయిన వారంతా ఆంధ్రప్రదేశ్ వాతావరణంలో ఇమడలేమని కొందరు ఈ విధమైన చర్యలకు దిగుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఐఏఎస్ ల ఈ బదిలీ పోరాటం మాత్రం రెండు రాష్ట్రాల్లో చర్చనీయాం శంగా మారింది.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 17-10-2024





## వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసిన వైద్యాధికారి డాక్టర్ లావణ్య




పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 16.

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను, ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లో ప్రభుత్వ వైశాలలో వైద్యులు, డాక్టర్" గా పని చేస్తున్న రాగుల కో ల్లు. లావణ్య భర్త డాక్టర్, " కాశి రావు దంపతులు బుధవారం అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకముగా కలిసి, శాలువలతో, బుక్కెలతో ఘనంగా సన్మానించారు.

## అయిన ముక్కుల, దోర్నాల గ్రామాలలోపొలం పిలుస్తుంది కార్యక్రమం.







పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 16.

పెద్ద దోర్నాలమండలం అయిన ముక్కల, దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ25% రాయితీపై శనగ జే.జి. 11రకము. మండలానికి50 క్వింటాలు మంజూరైనట్లు తెలిపారు.కావలసిన, రైతు సేవ కేంద్రం నందు రైతులు పేర్లు నమో చేసుకోవాలని అన్నారు.పత్తి. మిర.పపంటలను పరిశీలించామన్నారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి పంట పొలములో ఉన్న నీటిని కాల్వ ద్వారా బయటికి పంపాలని రైతులకు సూచించామన్నారు.ఈ కార్యక్రమంలో వి హెచ్ ఎ సుస్మిత,వి.ఏ.ఏ శివ నాయక్, విశ్వనాథ్,పార్వతీ భాయ్,రైతులు మాజీ జెడ్పిటిసి. జంగిలి. పిచ్చయ్య, బోళ్ల. బాలకృష్ణారెడ్డి, పొందుగుల. రామిరెడ్డి, వెన్న. కాశిరెడ్డి (సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు),కందుల. కాశిరెడ్డి,. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు



నందవరం నీలగిరి వార్త (16 అక్టోబర్ )

నందవరం మండల కేంద్రంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి శాసనసభ్యులు డాక్టర్ బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం ఎస్సీ కాలనీలో జల్ జీవన్ మిషన్ తో ఇంటింటికీ త్రాగునీరు కార్యక్రమం లో బాగంగా టిడిపి మండల నాయకుడు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురు రాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అజయ్ అనిల్ కలెల్లశివ జేసిబిరాజు దానియేలు సజీవ్ సాధిక్ పాల్గొన్నారు.

## పల్లె పండగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం: ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

### కూటమి పాలనలో పల్లెలకు వెలుగు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (16 అక్టోబర్ )

పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పల్లె పండుగ గ్రామల అభివృద్ధికి మహార్ధశగా మారిందని ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మూడవ రోజు ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ అన్నారు. పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాలు



కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అధ్వాన పరిస్థితికి చేరుకుందన్నారు. గ్రామాల్లో తాగునీటి, విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు



పరుగులు పెట్టిస్తామంటూ తెలిపారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గ్రామంలో మినీ గోకులాలకు భూమి పూజ చేశారు .ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు,మండల అయా శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుకుంట గ్రామాన్ని సందర్శించిన కర్నూల్ జిల్లా ఎస్పీ బిందు మాధవ్

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (16అక్టోబర్)

పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మకు జరిగిన అమానవీయ ఘటనకు చలించపోయి కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గ్రామానికి సందర్శించే విధంగా అసలైన నిందితులను ఎఫ్ఐఆర్ లో యాడ్ చేసి బి యన్ యస్ 109,354బి,ఎస్సీ ఎస్టీ పిఓఏ సెక్షన్స్ యాడ్ చేసి క్రూరమైన హింస ఘటనకు లోనైనా బాధితురాలకి సంపూర్ణ న్యాయం చేయాలని ఢిల్లీకి వెళ్లి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నేషనల్ ఎస్సీ కమిషనను కలిసి ఆధారాలతో నివేదిక సమర్పించి డిఐజి ఎస్పి స్థాయిలో ఎంక్వయిరీ చేయించేలా పోరాడి గోవిందమ్మకు పూర్తిగా న్యాయం చేసేంతవరకు అండగా వుంటున్న బి ఎస్ ఏస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ బాధితురాలు గోవిందమ్మను పరామర్శిస్తూ ఆయన మాట్లాడుతూ నిందితులు ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షిస్తాం మీరు ఆదోని కోర్టు మెజిస్ట్రేట్ దగ్గర 164 స్టేట్మెంట్లో ఎంతమంది పేర్లు చెప్తే అంతమందిని యాడ్ చేసి మీకు న్యాయం చేస్తామని భరోసా కల్పించడం జరిగింది నిరంతరం గోవిందమ్మ ఇంటిదగ్గర పోలీస్ పికెటింగ్ ఉంటుందని,భవిష్యత్తులో ఇటువంటి ఘటన నీపై జరగదమ్మా అంటూ హామీ ఇచ్చారు గోవిందమ్మను వివస్త్రను చేసి స్తంభానికి కట్టివేసిన స్థలాన్ని సందర్శించి ఘటన జరిగిన తీరును ఎస్ఐ నిరంజన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు తక్షణమే ఘటనలో తీసిన వీడియోను బాధితురాలకు ఇవ్వాలని ఎస్ఐ ను ఆదేశించారు ఈ సందర్భంగా అమ్రేష్ మాట్లాడుతూ యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకునే ఘటన కల్లుకుంట గోవిందమ్మకు జరిగిందని అన్నారు, వందలాదిమంది ఆమెను వివస్త్రను చేసి స్తంభానికి కట్టివేసి గ్రామ నడివీధుల్లో తిప్పుతూ ఆమెపై అట్రాసిటీ జరిపి మానభంగం చేయాలని ప్రయత్నించి పెట్రోల్ పోసి కాల్చి చంపాలన్న ఘటనకు చలించిపోయి సుమారుగా 30 రోజుల నుండి నిరంతరం ఆమె కోసం పరితపిస్తూ ఆమె చనిపోవాలని వుంది అంటూ ఏడుస్తూ భయానికి



లోనైనా ఆమెకు మనోధైర్యం చెప్పి భారత దేశంలో స్త్రీలకు అనేక చట్టాలు ఉన్నాయి నీకు ఖచ్చితంగా న్యాయం జరుగుతాదమ్మా నువ్వు బ్రతకాలి నీ బ్రతుకు భారతదేశానికి వెలుగు కావాలి అంటూ ఆమెకు ధైర్యం చెబుతూ సంబంధిత అధికారులను కలుస్తూ జరిగిన ఆమానవీయ ఘటనను వివరిస్తూ నిజాయితీగా నా ఆర్టికల్స్ తో సమాజానికి సంకేతం పంపిస్తూ సుమారుగా 15 రోజుల నుండి న్యాయపోరాట నిరాహారదీక్ష చేస్తూ జిల్లా ఉన్నతాధికారులను కదిలిస్తూ ఎస్పీ కల్లుకుంట గ్రామాన్ని సందర్శించే విధంగా పోరాటం ప్రజా సంఘ నాయకులను కలుపుకొని ఎమ్మిగనూర్ డివిజన్ ప్రాంతంలో చరిత్రలో జరగలేనటువంటి పోరాటాన్ని నడిపించడం జరిగిందన్నారు. ఈరోజు వరకు ఈ కేసు ప్రోగ్రెస్ లో సుమారుగా ఎఫ్ఐఆర్లో నమోదైన 9 మందే కాక 26 మందిని ఎఫ్ ఐ ఆర్ లో ఆల్ట్రేషన్ చేయించి ఆదోని సెషన్ కోర్టు మెజిస్ట్రేట్ దగ్గర 164 స్టేట్మెంట్లో వీడియో ఆధారంగా ఎంతమంది ఆ క్రూరమైన హింసకు పాల్గొన్నారో అంత మందిని కేసులో ముద్దాయిలుగా పరిగణించే విధంగా ఉద్యమాన్ని నడపడం నా జీవితంలో మర్చిపోలేనిది అన్నారు, ముఖ్యంగా నేను ఫోన్ చేసిన వెంటనే కల్లుకుంట గ్రామానికి చేరుకొని ఆమె ప్రాణాలను కాపాడిన పెదకడుబూరు ఎస్సై నిరంజన్ రెడ్డికి ప్రత్యేకంగా




కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా గ్రామ గ్రామాన సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు రెవిన్యూ డిపార్ట్మెంట్ పోలీసులు ద్వారా చేపట్టాలని మాట్లాడారు ఈ కార్యక్రమానికి మీ వెన్నంటే మేముంటామని ఎమ్మిగనూరు జేఏసీ నాయకులు వివిధ సంఘ నాయకులు అందరకు పేరుపేరునా ఉద్యమాభినందనలు తెలియజేశారు ఆదోని డివిజన్‌లో ఉండే ఎస్సీ ప్రజలు జాతి కోసం పోరాడే నాయకులు మీలాగా ఉండాలి నన్ను ప్రోత్సహించడం నాకు చాలా సంతోషం కలిగించిందన్నారు ఈరోజు ఎస్సీ సమాజం నా వెనక ఉండడం నిజమైన ఉద్యమకారున్ని గుర్తించడం చాలా సంతోషం వేసిందన్నారు భవిష్యత్తులో జాతికి అండగా ఉంటానని భరోసా నిచ్చాడు, 25 రోజులు నిస్వార్ధంగా గోవిందమ్మకు జరిగిన మానవీయ ఘటనకు ఉద్యమాన్ని నడపడం నాలో ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నాడు నిరస్రాయురాలైన గోవిందమ్మకు పూర్తిగా న్యాయం జరిగేంతవరకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నాడు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలతో ఎమ్మిగనూరు రెవెన్యూ డిటి వీరేంద్ర గౌడ్ టౌన్ సిఐ సుదర్శన్ రెడ్డి లు ఆమెకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు ఈ కార్యక్ర మంలో వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులకు ప్రభుత్వం తల్బల్ పట్టలు మంజూరు చేయాలి: వై.ఆశీర్వాదం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 16.

చెంచు గిరిజనులు పూరి గుడిసెల్లో కొంతమంది నివసిస్తున్నారు. గత మూడు రోజుల నుండి వర్షం కురవడంతో పూరీలు ఇల్లు వర్షానికి ఇల్లు కారుతున్నాయని. చెంచు గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెంచులకు తార్బాలిన్ పట్టలు మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని కోరినట్లు, కొ మరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లో ఉన్న చెంచు గిరిజన గూడెంలను కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం సందర్శించుటకు పోయినప్పుడు చెంచు గిరిజనులు తార్బాలిన్ పట్టలు కావాలని ఆవేదన వ్యక్తం చేశారని ఆశీర్వాదం ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిచినప్పుడు ఇబ్బందికరంగా ఉంటుందని, చెంచులు వాపోయారన్నారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల పూరి గుడిసెల్లో నివాసముంటున్న, చెంచు గిరిజను లగుడిసెల్లోకి పాములు, తేలు, తదితర కీటకాలు సేరి వర్షం పడ్డప్పుడల్లా చిన్నపిల్లలు, వృద్ధులు, పూరి గుడిసెల్లో చలికి వణుకుతూ భయం భయంగా బ్రతుకుతున్నారని



ఆశీర్వాదం పేర్కొన్నారు. ఇప్పటికి కొంత మంది చెంచులు పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం తక్షణమే ప్రతిపాదిక పైన తాల్బ్ లిన్ పట్టలు మంజూరు చేయాలని కోరారు. కొన్ని చెంచు గుడాలలో తాగడానికి నీళ్లు లేక అడవికి వెళ్లి ఊట నీరు పై ఆధారపడుతున్నారని, ఈ నీటి వల్ల జ్వరాలు వ్యాపిస్తాయని, ప్రకాశం జిల్లా కలెక్టర్ ను, వైద్య ఆరోగ్య శాఖ అధికారులను, శ్రీశైలం ఐటీడీఏ పీ.ఓ. ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనదని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌర వా అధ్యక్షులు వై.ఆశీర్వాదం ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోగిరిజన సంఘం నాయకులు కుడుముల. వెంకటేశం, ధ్వంసం. వెంకటేశం, కో





ల్ల మయ్య, భ్రమరాంబ పార్వతి, వీరన్న, పెద్దిరాజు, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగ కార్యక్రమంలో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతినిధి :

బుట్టాయిగూడెం మండలంలో 4 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ రాష్ట్రవ్యాప్తంగా పల్లెపండుగ పేరుతో ఒకేసారి రికార్డు స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధు లతో వీటిని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ పల్లె



పండుగలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్లతో 30,000 పనులను చేపట్టనుందన్నారు. రాష్ట్రంలోని 13,324 గ్రామాల్లో ఒకేసారి నిర్వహించనున్నారు, ఇది గ్రామీణ అభివృద్ధికి పెద్ద దోహదం చేసే అవకాశం ఉందన్నారు.ఈకార్యక్రమంలో ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు ,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగ కృష్ణ ,జిల్లా కార్యదర్శి గడ్డమును రవికుమార్,మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు ,ఎంఆర్ఓ , ఎంపీడీఓ,ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం ప్రాజెక్ట్ టూరిజం కోసం స్థల పరిశీలన







నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డి పెట్ మండలం లోని పోచారం ప్రాజెక్ట్ టూరిజం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం స్థలాన్ని బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ మన్నే ప్రభాకర్ , ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్టును టూరిజం అభివృద్ధి లో భాగంగా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వెంకంపల్లి బ్రిడ్జి ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి,వైస్ చైర్మన్ బాబు రావు, నాగిరెడ్డి పెట్ మాజీ ఎంపీపీ రాజ్ దాస్,మాజీ ఎంపిపి సంజీవులు, తాండూర్ సర్పంచ్ సంగమేశ్వర్,సొసైటీ డైరెక్టర్ బన్సీ, కిషన్ తదితరులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మండలం ఆరెపల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటిక్యాల వెంకటేష్ ఆధ్వర్యంలో లో మంజేడి రాధమ్మ భర్త రాజిరెడ్డి కి 22500 రూపాయలు చెక్ ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు ఇటిక్యాల లింగయ్య మాజీ సర్పంచ్ నవీన రాజు మాజీ సర్పంచ్ మల్లేశం అరేకుల అధ్యక్షులు సిలువని తిరుపతి గుండెకార్ల లక్ష్మన్ మంజీడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ కి సహకరించిన అర్బన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిల్లి కనుకయ్య ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 01 గంటల వరకు నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని ఆహ్వానించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం దొరకకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి ఇబ్బందులను తొలగించడానికి ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువత రక్తదానానికి ముందుకు రావాలని,రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. రక్తదానం చేయాలనుకున్న వారు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తలసేమియా సికిల్ సెల్ సొసైటీ నిర్వాహకులు కోటపాటి రత్నావళి,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,కామారెడ్డి జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పప్పుల రాజేంద్రప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

# పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను జయప్రదం చేయాలి

**- అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు.**

**- పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు.**

**- పోలీసు ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొనాలి.**

**- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.**

**- ఉత్సాహవంతులైన వారికి పోలీస్ ప్రతిభ తెలిపే లఘు చిత్రాలు, ఫోటోలపై పోటీ.**

**- సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపుకుంటున్నామని జిల్లా ఎస్పి ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ అక్టోబర్ నెల 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. యువత, విద్యార్థులు బాగమై అమర పోలీసులకు నివాళి ఘటించాలి అన్నారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగం పై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తామని, అత్యవసర సమయంలో బాధితులకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తామని అన్నారు. ఇందులో భాగంగా అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. అమరు పోలిసులను స్మరిస్తూ క్యాండిల్ ర్యాలి, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారు. పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయని అన్నారు. సినిమా థియేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుందని ఎస్పి పేర్కొన్నారు.

తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారని మొదటి విభాగంలో 12వ తరగతి విద్యార్థుల వరకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశంపై, రెండోవ విభాగంలో డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశాల పై జరిగే వ్యాస రచన పోటీలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేశారు. రెండు విభాగాల్లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు బహుమతి ప్రదానం చేస్తామని మరియు ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయటం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ మూడు వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని అన్నారు.

**లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు**

పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా




ఉండే తక్కువ విడిది గల షార్ట్ ఫిల్మ్, రీసెంట్ ఫోటోలు, ఆర్టికల్ లపై కాంపిటీషన్ నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల వారు వారి వద్ద ఉన్న షార్ట్ ఫిలిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫొటోస్, న్యూస్ ఆర్టికల్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజల సంబంధాల అధికారికి అక్టోబర్ నెల 27వ తేదీలోగా అందించాలని, వివరాలకు 7013923377 ను సంప్రదించవచ్చని తెలిపారు. పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయని అన్నారు.

# ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ రాస్తారోకో ధర్నా

**ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాలల మూడవ రోజు కార్యచరణ**

**దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాలల కొనసాగుతున్న నిరవధిక బంద్**

**రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ కళాశాలల ర్యాలీ రాస్తారోకో బంద్ విజయవంతం**

**500 మంది విద్యార్థులు అధ్యాపకులు విద్యార్థి సంఘం నాయకులు**

**ఎంటిఎఫ్ ఆర్టిఎఫ్ నిధులు విడుదల చేయాలి**

**మూడు సంవత్సరాల 7500 కోట్లు బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్**

**ఒకేషనల్ పారామెడికల్ కళాశాలల విద్యార్థులు సైతం ధర్నా**

**విద్యార్థి సంఘాల పూర్తి మద్దతు**

**విద్యార్థులు విద్య అధ్యాపకులు**

**14 నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు**



**కొనసాగుతున్న బంద్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేట్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో బుధవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు అధ్యాపకులు, విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ 2001-22 నుండి 2023 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలకు రావాల్సిన స్కాలర్షిప్స్ ఎం టి ఎఫ్ ఆర్ టి ఎఫ్ నిధుల విడుదల గురించి ధర్నా నిర్వహించామని ఒకేషనల్ పారామెడికల్ డిగ్రీ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు మేనేజ్మెంట్ తో కలిసి ధర్నా నిర్వహించామని 500 మంది విద్యార్థులు అధ్యాపకులు,



విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు అని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా బకాయిలు 7500 కోట్లు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దేవరకొండ కొండమల్లేపల్లి ప్రైవేటు జూనియర్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలను చూసి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థి

**దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ రాము చౌహాన్**

**తెల్దేవరపల్లి ప్రాథమిక పాఠశాల చదువుకున్న ఎస్ రాము చౌహాన్**

**స్వీయ అనుభూతి పొందిన ఆనాటి (విద్యార్థి )ఎస్ రాము చౌహాన్**

**చిన్ననాటి జ్ఞాపకాలను పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి కలియదిరిగిన ఎస్ రాము చౌహాన్**





దేవరకొండ నీలగిరి వార్త

పాఠశాల బాల్యం తరగతి గదులు జ్ఞాపకాలు ఊహలు మధురానుభూతులు కాలం కాలచక్రంలో తిరిగిరాని జ్ఞాపకాలు అలాంటి గొప్ప జ్ఞాపకాలను మళ్లీమళ్లీ గుర్తు చేసుకుంటూ తాను చదివిన ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు. ఆ పాఠశాల విద్యార్థి ఎస్ రాము చౌహాన్. చందంపేట మండలంలోని తేల్దేవరపల్లి ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన ఎస్ రాము చౌహాన్ ఒకటి నుండి ఐదు వరకు తెల్దేవరపల్లి పాఠశాలలో విద్యను అభ్యసించారు. తదనంతరం వివిధ ప్రాంతాలలో ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు ఉన్నత చదువులు చదువుకొని నేడు దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్గా ఉద్యోగాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం ఆయన లయన్స్ క్లబ్ పిలుపు మేరకు పాఠశాలను సందర్శించారు. తాను చదువుకున్న తరగతి గదులను పాఠశాల ఆవరణను తాను స్వయంగా నాటిన మొక్కలను తాకి స్వయ అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇంతటి వాడిని కావడానికి పాఠశాల విద్య తనకు ఎంతో దోహదం చేసిందని ఆనాటి చిన్ననాటి జ్ఞాపకాలను తిరిగి మళ్లీ గుర్తుకు వస్తున్నాయని తెలిపారు. ఏది ఏమైనా చదివిన పాఠశాల బోధించిన గురు వులను గుర్తు చేసుకుంటూ జ్ఞాపకాలను నెమరు వేసుకునే విద్యార్థిగా రాము చౌహాన్ను అభినందించాల్సిందే.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ బ్యాంక్ మేనేజర్

**దాతల సహకారంతో రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు, పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం**

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1270 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని ఐరెడ్డి శ్రీలత విజయసింహా రెడ్డి శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని ట్రస్టు ద్వారా దాతల సహకారంతో గత 1270 రోజులుగా అన్నార్తులకు పేదలకు అన్నదానం చేయడం హర్షించదగ్గ విషయమని ట్రస్టుకు సహరిస్తున్న దాతలకు సేవాకార్య క్రమాల్లో పాల్గొంటున్న సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఈరోజు ఈ అన్నదాన కార్యక్రమం నందు పాల్గొని పేదలకు భక్తులకు అన్నదానం చేసే అవకాశం కల్పించిన ట్రస్టు వారికి కృతజ్ఞతలు అన్నారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ చల్లా సత్తయ్య పొలాస రాజేందర్ నక్క వేణు మధు కవిత పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభించిన సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్



నీలగిరి వార్త

పిఎసిఎస్ ఎల్లారెడ్డి లోని పి పి సి గండిమాసానిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ శ్రీ ఏగుల నర్సింలు, మరియు వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రంలో మాత్రమే మీ వరి ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని తెలిపారు అలాగే దళారులకి అమ్మి మోసపోవద్దని తెలియజేయడం జరిగింది. క్వింటాల్కి

ఎ గ్రేడ్ ధాన్యానికి 2320

బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటి సురేష్ సార్, ఎఈఓ సతిష్ సార్ డైరెక్టర్లు దేవదాస్ , లక్ష్మన్ నాయక్, నర్సింలు , మరియు గ్రామ పెద్దలు శ్రవణ్ కుమార్, వహాబ్, వహీద్,బబ్లూ, శంకర్, సిబ్బంది మల్లేష్ , సత్యం , ప్రభుదాస్ మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



సాయంత్రం కామారెడ్డి రోడ్లు భవనాల అతిథి గృహంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ గారిని మర్యాద పూర్వకంగా కలసిన నిజామాబాద్ ఆర్యవైశ్యులు ఉప్పలంచ భూం లింగం, గాజవాడ హనుమంత్ రావ్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ కోవూరు జగన్, తదితరులు పాల్గన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధు శర్మకి వినతి పత్రం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఎరుకల పెద్ద సాయిలు ఇంటిపై 50 మంది కిరాయి గుండాలచే దాడి చేయించి కులం పేరుతో దూషించి తిరిగి అతని తల్లి 70 సంవత్సరాల వృద్ధురాలుపై తప్పుడు కేసు పెట్టిన వారి పైన చర్యలు తీసుకొవాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల ఐక్య పోరాట సమితి సాధన సమితి కోనేరు సాయికుమార్ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధు శర్మ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ మాట్లాడారు కామారెడ్డి జిల్లా గాంధారి గ్రామానికి చెందిన ఎరుకల పెద్ద సాయిలు తండ్రి ఎరుకల నరసయ్య గత 25 సంవత్సరాల క్రితం గాంధారి వారి కుటుంబంతో సహా వచ్చి దేశ్ పాండ్ హనుమంతరావు వద్ద ఖరీదుకు భూ స్థలం 360 గజాల తీసుకోవడం జరిగిందని మూడు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే గత నెల 26 తేదీ రోజున దిలీప్ రావు, కృష్ణ గౌడ్ ,భాస్కర్ గౌడ్, తాటి మధుసూదన్, బేజుగం సంతోష్ వారే కాకుండా కామారెడ్డి నుండి బిక్కునూరు నుండి 50 మంది ఆడ మగ గుండెలను తీసుకువచ్చి ఇంటిలో లేని సమయంలో ఇంటిపై దాడి చేసి ఎరుకల బుద్దవ్వ, ఎరుకల రేణుక, ఎరుకల సాయవ్వ ఎరుకల రమేష్ పైన బూతు మాటలు కులం పేరుతో తిడుతూ ఇష్టం వచ్చినట్లు దాడి చేయడం జరిగిందని , దీనిపైన గాంధారి ఎస్సై కి ఫిర్యాదు చేస్తే తిరిగి వీరి పైన దాడి చేశారని నీపైనే కేసు నమోదు అవుతుందని అంటున్నాడని, ఇట్టి విషయం పైన జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ స్పందించి దాడి చేసిన వారి పైన దాడి చేయించిన పైన వారి పైన కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు కేసు నమోదు చేస్తామని తెలిపారని అన్నారు. అంతే కాకుండా ఇట్టి విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుర్ర రాములు ఎరుకల భూమవ్వ, ఎరుకల పెద్ద సాయిలు ఎరుకల రేణుక, ఎరుకల సాయవ్వ, ఎరుకల రమేష్ పాల్గొన్నారు.

## ఆర్డీవో ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్ వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గం కి సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఎస్ఎస్ఆర్-2025 ఓటరు జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ 29 అక్టోబర్ చేయబడుతుంది అని తెలిపారు అదేవిధంగా మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి శాసన మండలి పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తేది: 01నవంబర్ నాటికి డిగ్రీ చదివి 3 సం పూర్తి కాబడిన వారు పారం-18 ద్వారా మరియు ఉపాద్యాయులు పారం-19 ద్వారా ఓటరు నమోదుకై 6 నవంబర్ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇట్టి సమావేశమునకు రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానంద రావు బింగి మహేశ్ కాంగ్రెస్ నరేందర్ బిఆర్ఎస్ బిల్లా కృష్ణ బిజెపి రామస్వామి గౌడ్ టీడీపీ వేములవాడ మండల తహశీల్దార్ మహేష్ కుమార్ మరియు ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేటలో వరి కొనుగోలు ప్రారంభం



నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:
నాగిరెడ్డిపేట మండలంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది .పోచారం వదలపర్తి మాల్తుమ్మెద గోలింగాల, చినూర్ వాడి ఈ గ్రామాలలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఏఎంసి డైరెక్టర్లు తెలుగు నాగేశ్వర్, ఆరిఫ్ ,సొసైటీ చైర్మన్ నర్సింలు సేటు, వైస్ చైర్మను రాజిరెడ్డి, సీఈఓ సందీప్ కుమార్ ,ఏవో ఎమ్మార్వో గవర్నమెంట్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ ఠాగూర్ ఇమామ్ శ్రీనివాస్ రెడ్డి రామచంద్ర రెడ్డి పోచారం కిరణ్ రామకృష్ణ సురేందర్ గౌడ్ ప్రశాంత్ సన్నీ సంతోష్ సాయ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ సిబ్బంది డైరెక్టర్లు పాల్గొన్నారు.



ఎరుకల పెద్ద సాయిలు ఇంటిపై 50 మంది కిరాయి గుండాలచే దాడి చేయించి కులం పేరుతో దూషించి తిరిగి అతని తల్లి 70 సంవత్సరాల వృద్ధురాలుపై తప్పుడు కేసు పెట్టిన వారి పైన చర్యలు తీసుకొవాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల ఐక్య పోరాట సమితి సాధన సమితి కోనేరు సాయికుమార్ రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధు శర్మ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కోనేరు సాయికుమార్ మాట్లాడారు కామారెడ్డి జిల్లా గాంధారి గ్రామానికి చెందిన ఎరుకల పెద్ద సాయిలు తండ్రి ఎరుకల నరసయ్య గత 25 సంవత్సరాల క్రితం గాంధారి వారి కుటుంబంతో సహా వచ్చి దేశ్ పాండ్ హనుమంతరావు గారి వద్ద ఖరీదుకు భూ స్థలం 360 గజాల తీసుకోవడం జరిగిందని మూడు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. అయితే గత నెల 26 తేదీ రోజున దిలీప్ రావు, కృష్ణ గౌడ్ ,భాస్కర్ గౌడ్, తాటి మధుసూదన్, బేజుగం సంతోష్ వారే కాకుండా కామారెడ్డి నుండి బిక్కునూరు నుండి 50 మంది ఆడ మగ గుండెలను తీసుకువచ్చి ఇంటిలో లేని సమయంలో ఇంటిపై దాడి చేసి ఎరుకల బుద్దవ్వ, ఎరుకల రేణుక, ఎరుకల సాయవ్వ ఎరుకల రమేష్ పైన బూతు మాటలు కులం పేరుతో తిడుతూ ఇష్టం వచ్చినట్లు దాడి చేయడం జరిగిందని , దీనిపైన గాంధారి ఎస్సై కి ఫిర్యాదు చేస్తే తిరిగి వీరి పైన దాడి చేశారని నీపైనే కేసు నమోదు అవుతుందని అంటున్నాడని, ఇట్టి విషయం పైన జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ గారు స్పందించి దాడి చేసిన వారి పైన దాడి చేయించిన పైన వారి పైన కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు కేసు నమోదు చేస్తామని తెలిపారని అన్నారు. అంతేకాకుండా ఇట్టి విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుర్ర రాములు ఎరుకల భూమవ్వ, ఎరుకల పెద్ద సాయిలు, ఎరుకల రేణుక, ఎరుకల సాయవ్వ, ఎరుకల రమేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలను ఎంపిక చేయాలి

**ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు**

**ప్రతి రైతుకు 2 లక్షల రుణ మాఫీ తప్పనిసరిగా పూర్తి చేస్తాం**

**జనవరి నుంచి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా**

**అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 16:
ప్రజా ప్రభుత్వంలో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు నిరుపేదలను మాత్రమే ఎంపిక చేయాలని, ఒక అనర్హుడిని ఎంపిక చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా, మంత్రి అధికారులతో వెంటనే పనులు పూర్తి అయ్యేలా సూచనలు ఇస్తూ, సంబంధిత పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు పూర్తవుతున్న నేపథ్యంలో నెలాఖరు నాటికి గ్రామాల వారీగా మంజూరు చేయాల్సిన ఇండ్ల జాబితా వస్తుందని, మొదటి దశలో నిరుపేదలను పార్టీలకతీతంగా ఎంపిక చేయాలని సూచించారు. అనర్హులకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిస్తే ఆ ఇంటిని రద్దు చేయడంతో పాటు, సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టు పూర్తయిందని, నాలుగు, ఐదు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తామని, ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రేషన్, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, మొదలగు అన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. జనవరి ఒకటి నుంచి రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీ పెండింగ్ ఉన్న 13 వేల కోట్లు విడుదల చేయడం జరుగుతుందని, ఏ రైతుకు కూడా రుణమాఫీ ఎగ్గొట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలిపారు. రైతు రుణమాఫీకి సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తామని, ఆ షెడ్యూల్ ప్రకారం 2 లక్షల పైగా రుణాలు ఉన్న వారు పై నున్న రుణాలు చెల్లిస్తే 2 లక్షల వరకు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తామని అన్నారు. బయటి ప్రాంతాల నుంచి సన్న వడ్లు మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి వారం మండలంలోని గ్రామాలను ఎంపిడిఓ, తహసిల్దార్ లు తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఖమ్మం రూరల్ మండలంలో ప్రజలకు అవసరాల మేరకు అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలం గుర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్న చోట నీరు సరఫరా చేయాలని, లేని పక్షంలో స్థానికంగా ఉన్న వనరులను సమకూర్చుకొని యుద్ధ ప్రాతిపదికన నీరు సరఫరా చేసే విధంగా పనులు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని, తర్వాత డ్రైయిన్ల నిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ముత్తగూడెం విద్యార్థుల సౌకర్యార్థం ఆర్.టి.సి. బస్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పల్లెగూడెం నుండి ఎం.వి. పాలెం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పడిపోయిన విద్యుత్ పోల్ లను వెంటనే తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్ లను సరి చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ గణేష్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వాల వైఫల్యం

**వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలి**

**రెవిన్యూ కార్యాలయాల ముందు జరిగిన ధర్నాలో పలువురు వక్తల డిమాండ్**





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 16:
గత నెల ఒకటో తేదీన కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు ఉప్పొంగింది వరద ముంపుకు వేలాది ఇల్లు నీటమునిగాయి ఇండ్లలోని అనేక వస్తువులు ఇల్లు దెబ్బతిన్నాయి సర్వం కోల్పోయిన ప్రజలకు కట్టుబట్టలే మిగిలాయి ఆ ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 16,500 ఇంకా వందల మందికి బ్యాంక్ అకౌంట్ లో పడటం లేదు తీవ్రంగా దెబ్బతిన్న ఇళ్లకు పూర్తిగా నష్టపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి వరదముంపు బాధితులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ రావు టి బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్ జె సి కృష్ణ అన్నారు బుధవారం ఖమ్మం అర్బన్. రూరల్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజులు పైన గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు బ్యాంక్ అకౌంట్లో ఇంకా వందలాదిమందికి 16,500 వేయలేదని మరోవైపు పూర్తిగా దెబ్బతిని ఇల్లులు కూలిపోయి కాంపౌండ్ వాల్ కూలిపోయి ఇంట్లోనే సర్వం వస్తువులు మున్నేరులో కొట్టబోయిన బాధితుల లిస్టు తయారు చేయకుండా వారికి ఆర్థిక సహకారం అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ బాధితులకు 3 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు జిల్లాలోని ఉన్న ముగ్గురు మంత్రులు వివిధ శంకుస్థాపన కార్యక్రమాలతో. సమీక్ష సమావేశాలతో రోజులు గడుపుతున్నప్పటికీ వరద బాధితులని పట్టించుకోవడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని వెంటనే వరద బాధితుల పరిస్థితులపై వారి బ్యాంక్ అకౌంట్లో డబ్బులు పడే విషయంపై సమీక్షలు కూడా నిర్వహించాలని అధికారులను అప్రమత్తం చేయాలని వరద ముంపు గురైనటువంటి ప్రతి ఒక్కరికి సహకారం అందించాలని ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ప్రత్యేకమైన అధికారులను కౌంటర్లను ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లాలో నీట మునిగిన రైతుల పొలాలకు నష్టపరిహారం రైతులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వై విక్రం యర్రా శ్రీనివాసరావు భూక్య శ్రీనివాసరావు నంద్ర ప్రసాద్ దొంగల తిరుపతిరావు పిన్నింటి రమ్య కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు బండారు యాకయ్య ఎస్కే ఇమామ్ ఎస్ కే సైదులు శీలం వీరబాబు. ఎస్ కే బాబు ఎస్కే అమీనా తమ్మినేని రంగారావు రంగు హనుమంత చారి సారంగి పాపారావు టిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు రుద్ర గాని శ్రీదేవి రామ్మోహన్రావు కొప్పెర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**

**ఖమ్మం కేంద్రంగా ఐక్య ఉద్యమాలకు శ్రీకారం**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 16:
రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గందరగోళ పరిస్థితిలో ఉందని, విద్యా రంగంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి పెండింగ్ స్కాలర్ షిప్ %ః% ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల నాగరాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల రామకృష్ణ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, ఆర్జెసి కృష్ణలు డిమాండ్ చేశారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి వెంకటేష్ అధ్యక్షతన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్ బకాయిలు 2500 కోట్ల రూపాయలు, రియంబర్స్మెంట్ 4000కోట్లకు పైగా బకాయిలు విడుదల చేయకుండా జప్యం చేస్తున్నారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల పట్ల ప్రభుత్వ అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కంటే ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలలోని ఎక్కువమంది విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు మూడు రోజుల నుండి నిరవధిక బంద్ చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరతనట్లు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం కలువపోవడం వల్ల విద్యా శాఖలో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. విద్యా శాఖకు ప్రత్యేక మంత్రిని వెంటనే కేటాయించాలని వారు కోరారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై సిఎం దృష్టి పెట్టడంలేదని విద్యా రంగం సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల లక్షలాది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు మూడు రోజుల నుండి కళాశాలలు బంద్ ఉండటంతో ఇంటి వద్దే ఉండే పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీ కళాశాలల యాజ మాన్యాలతో ప్రభుత్వం చర్చించకుండా మౌనంగా ఉండటం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని కారణంగా నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వారు విద్యారంగం పట్ల అలసత్వం ప్రదర్శించడం తగదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ 18న పెద్ద ఎత్తున ఛలో కలెక్టరేట్, దశల వారిగా జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఖమ్మం జిల్లా వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం నాయకులు కోట అప్పిరెడ్డి, మోహన్ రెడ్డి, కిరణ్ శౌరి, నవీన్, బొమ్మ సత్య ప్రసాద్, డేర్ కిరణ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ లు ప్రసంగించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు టి లక్ష్మణ్, ప్రవీణ్ ,సుధాకర్, రాజు, సాయి, మన్సూర్, చంద్రశేఖర్ , పృథ్వి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో దేశాయి బీడీ కంపెనీ ముట్టడి

**రెండు గంటల పాటు కార్మికులతో భారీ ధర్నా**

**దిగివచ్చిన యాజమాన్యం**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా దేశాయ్ బీడీ కంపెనీ ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. రెండు గంటల పాటు జరిగిన ఆందోళన కి యాజమాన్యం దిగవచ్చి చర్చలకు పిలిచింది. పోలీసులు ప్రవేశించి ఆందోళనను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు ఎంతటికి కార్మికులు వినకపోవడంతో దేశయీ బీడీ యాజమాన్యం వచ్చి చర్చలకు పిలిచి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన తాత్కాలికంగా విరమించారు. ఈనెల 23న చర్చల ద్వారా సమస్య పరిష్కారం చేద్దామని యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ జిల్లా అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారా□నాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేసిన భారీ సంఖ్యలో కార్మికులు వచ్చి విజయవంతం చేశారని అన్నారు. దేశాయ్ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి ప్రతి 1000 రూపాయలకు పది రూపాయల చొప్పున అన్యాయంగా వసూలు చేస్తుందని కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు మొత్తం 52 సెంటర్లలో సుమారు 100 కోట్లకు పైగా అవినీతికి కార్మికుల డబ్బును దోచుకున్న దానిలో దేశాయి బీడీ యాజమాన్యం ఉన్నదని దీని మీద రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజాలు బయటపెట్టి కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాంపిల్ బీడీ ల పేరుతో రోజుకు 400 బీడీలు వసూలు చేస్తున్నారని వెంటనే అది ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు బాలమణి, ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, అరుణ్ ,శ్రీహరి రాణి భాగ్యమ్మ రేణుక లక్ష్మి ,ప్రేమ లత, జ్యోతి, సత్యం ,రాజనర్సు, వాణి మంజుల తదితరులు పాల్గొన్నారు.